క్లుప్తంగా

కోరుకొండ సైనిక్ స్కూల్‌లో సీటు


జోష్మిక

కల్లూరు: ఏపీలోని కోరుకొండ సైనిక్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్ష ఫలితాలను గురువారం విడుదల చేశారు. ఇందులో శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన మల్లవరం గ్రామానికి చెందిన నరసింహారావు – మౌనిక దంపతుల కుమార్తె జోష్మిక 300 మార్కులకు గాను 271 మార్కులతో జాతీయ స్థాయిలో 714 ర్యాంక్ సాధించింది. ఆమెతో పాటు తమ వద్ద శిక్షణ తీసుకున్న మరికొందరికి కూడా సీటు వచ్చే అవకాశముందని సెంటర్ నిర్వాహకుడు గునుకుల ఈశ్వరరావు తెలిపారు.

బాలికా సాధికారతపై అవగాహన

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం బాలికా సాధికారతపై అవగాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు హెల్ప్‌లైన్ నంబర్లను వివరించారు. విద్యార్థినులకు ఉన్న చట్టాలు, వారిని కాపాడుకునే విధానాన్ని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం షీ టీమ్ ఎఎస్ఐ నాగేందర్, పీసీ రాజు, భరోసా టీమ్ నుంచి రాజకుమారి, సఖీ టీమ్ నుంచి సరిత, ఎఎన్ఎం సునీత, హెచ్ఎం జె.జాన్సీరాణి పాల్గొన్నారు.

ఆలయాల నూతన కమిటీలు ఎన్నిక

వేంసూరు: మండలంలోని కుంచపర్తి మారెమ్మ తల్లి ఆలయం, వేంసూరు సంతాన వేణుగోపాలస్వామి ఆలయాల నూతన కమిటీని గురువారం నియమించారు. కుంచపర్తి ఆలయ చైర్మన్‌గా జమ్ముల కోటిస్వామి, కమిటీ సభ్యులుగా ఇజ్జగాని శ్రీరాములు, దయాకర్‌రెడ్డి, దాయక రాము, చిమట కేశవరావు, కిరణ్, వేంసూరు సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ మల్లెల్లి గురుప్రసాద్, కమిటీ సభ్యులుగా రావి శ్రీదేవి, మధుసూధన్‌రావు, పుల్లారావు, అల్లడి పుల్లారావులచే ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్.సమత ప్రమాణ స్వీకరం చేయించారు.

ఎర్రుపాలెం టీజీపీప..

ఎర్రుపాలెం: మండలంలోని ఎర్రుపాలెంలో గురువారం టీజీపీప తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, జనరల్ గురుకుల పాఠశాలల పేరెంట్స్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గుడేటి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఇనపనూరి రవికుమార్, కోశాధికారిగా నంద్రు రాజారావు, వైస్ ప్రెసిడెంట్‌గా జ్వాలా సురేష్‌ను ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీలుగా సంగ్యపు అనీల్‌కుమార్, వరుపల్లి మౌనికతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా లోకేష్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు అవార్డు


బెస్ట్ అవార్డును అందుకుంటున్న అంగన్‌వాడీ టీచర్ అరుణకుమారి, తదితరులు

ఏన్కూరు: మండల కేంద్రంలోని సెక్టార్-4లో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న ఆర్ అరుణకుమారికి అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బెస్ట్ అవార్డును ఎంపిక చేశారు. ఈ అవార్డును శిశు సంక్షేమశాఖ కమిషనర్‌గా నిర్మల కాంతి వెస్లీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమెను సీడీపీఓ ఎస్.దయామణి, సూపర్‌వైజర్లు వెంకటమ్మ, రేఖాబాయిలు అభినందించారు.

పోలీసుల కవాతు

తల్లాడ: రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గురువారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన బిల్లుపాడు, అన్నారుగూడెం, మల్లవరం గ్రామాల్లో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండల్‌రావు, కానిస్టేబుళ్లు బాలాజీ, కృష్ణ పాల్గొన్నారు.

కార్ల్ మార్క్స్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

వైరా: సోషలిస్టు సమాజం కోసం కార్ల్ మార్క్స్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. ప్రపంచ మేధావిగా కీర్తి పొందిన కార్ల్ మార్క్స్ వర్ధంతి వేడుకలను గురువారం వైరా స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల్‌మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లెంపాటి వీరభద్రం, మండదపు రామారావు, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొంతు సమత, కురుగుంట్ల శ్రీనివాసరావు, వేల్పుల మైకేల్, తోట కృష్ణవేణి పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

- నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతా
- రూ.250 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదన
- పురోగతిలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు
- విద్యా, వైద్య, పారిశుద్ధ్య, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి


టేకులపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, పక్కన ప్రజాప్రతినిధులు

పెనుబల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో 100 కోట్ల రూపాయల విలువ చేసే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, వేగంగా పనులు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఇదంతా తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వందరోజుల్లోపే పనులు చేయడం సంతోషంగా ఉందన్నారు. గురువారం పెనుబల్లి మండలంలోని తుమ్మలపల్లి, కుప్పెనకుంట్ల, కారాయిగూడెం, టేకులపల్లి, రామచందర్‌రావుబంజర్, మండాలపాడు, కోంద్రుపాడు గ్రామాలకు మంజూరైన సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు నిర్వహించి.. గ్రామాల మధ్య అంతర్గత రహదారులను బీటీ రోడ్లుగా చేసే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, గతంలో మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్‌గా అభివృద్ధిలో నిలుపుతానని ఆమె అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధిహామీ, ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ, సీఆర్ఆర్, టీయూఎఫ్ఐడీసీ, ఐటీడీఏల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటి వరకు 250 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపగా.. ఇప్పటికే రూ.100 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని, మరో రూ.100 కోట్ల విలువైన పనులకు అనుమతులు రావాల్సి ఉందన్నారు. విద్యా రంగంలో హాస్టల్ విద్యార్థుల కోసం మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ప్రతీ విద్యార్థికి బెడ్, పరుపు ఇచ్చేందుకు నిధులు మంజూరీ చేయడం జరిగిందని, త్వరలోనే హాస్టల్‌కు బెడ్లు, పరుపులు అందజేయడం జరుగుతుందని.. సీఎంఎఫ్‌టీ నిధులతో పీహెచ్‌సీలు, ఏఎన్ఎం సబ్ సెంటర్లు, అంతర్గత నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని కుప్పెనకుంట్లలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆత్మా మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, స్థానిక నాయకులు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, ఈడా కమలాకర్‌రావు, మాధవరెడ్డి, నవజీవన్, రాధాకృష్ణ, కృష్ణవేణి, కోటేశ్వరరావు, విశ్వనాథ్, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, దామోదర్, ఎంపీడీఓ అనురాధ, తహసీల్దార్ వరప్రసాద్, పంచాయతీ రాజ్ ఏఈ రమేష్, ఎంపీఈఓ వాల్మీకి రమేష్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు

ఏన్కూరు: నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. మండలంలోని తూతకలింగన్నపేట, బురదరాఘవాపురం, కోదండ రామాపురం తండాల్లో గురువారం సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరెం వరలక్ష్మి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు, తహసీల్దార్ శేషగిరిరావు, కాంగ్రెస్ నాయకులు వేముల కృష్ణప్రసాద్, స్వర్ణ నరేందర్, ఉప్పెర్ల ఆనందప్రసాద్, శివకుమార్, రామారావు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



ఫీల్డ్ విజిట్‌లో విద్యార్థులు

మధిరరూరల్: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం క్షేత్రస్థాయి పర్యటన (ఫీల్డ్ ట్రిప్) చేశారు. మండలంలోని మాటూరు గ్రామ సమీపంలో ఉన్న హెచ్ఎస్‌వీ గ్రూపు పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశ్రమలో తయారవుతున్న ఉత్పత్తులను గమనించారు. డిష్ వాషర్స్, హోం క్లీనర్స్, అగరబత్తులు, వాషింగ్ మిషన్ లిక్విడ్స్, పౌడర్స్, డిటర్జెంట్స్ తదితర ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కావాల్సిన సదుపాయాలను, రుణ సౌకర్యం పొందవలసిన విధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో స్వయం ఉపాధి పొందే విధంగా హెచ్ఎస్‌వీ గ్రూప్ అధినేత సృజన పరిశ్రమ ఏర్పాటు, విధి విధానాలు, నిర్వహణ తదితర విషయాల గురించి వివరించారు. ఈ పరిశ్రమలో తయారవుతున్న ఉత్పత్తులను తక్కువ ధరలకే ప్రజలకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రీ, అధ్యాపకులు జి.అరుణ, ఎస్.ఇందిర, పి.సుజాత, పి.వీరన్న, అఫ్రోజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జేవీఆర్ కళాశాలలో..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్ అనుమతితో తెలుగువిభాగాధిపతి డాక్టర్ ఎం.మాధవి ఆధ్వర్యాన విద్యార్థుల స్టడీ ప్రాజెక్టులో భాగంగా సత్యంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యక్ష పరిశీలనగా ఈ గ్రామాన్ని ఎంచుకొని ఆ పేరు రావటానికి కారణమైన సత్తెమ్మతల్లి గ్రామదేవత ప్రాముఖ్యతను తెలుసుకోవటానికి విద్యార్థులతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో విద్యార్థులు స్వప్న, దివ్య, దుర్గాభవాని, దీపిక పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పార్లమెంట్

మధిర: నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్‌లో గురువారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాష్ట్రపతిగా, ప్రధానమంత్రిగా, స్పీకర్‌గా, హోం మినిస్టర్‌గా, వివిధ శాఖల మంత్రులుగా వ్యవహరించారు. అదేవిధంగా విద్యార్థులు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలుగా పాత్రలను పోషించి మాక్ పార్లమెంట్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మాక్ పార్లమెంట్ నిర్వహించేందుకు సహకరించిన ఉపాధ్యాయులను, వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

హ్యాండ్ వాష్‌పై అవగాహన

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం అంగన్‌వాడీ-2 కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్.బీజాన్‌బీ, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజీనామా

ముదిగొండ: మండలపరిధిలోని మేడేపల్లి సొసైటీ అధ్యక్షుడు సామినేని వెంకటేశ్వరరావు మేడేపల్లి మాజీ సర్పంచ్ సామినేని రమేష్‌లు గురువారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి పంపనున్నట్లు తెలిపారు.

'ఉపాధి' పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సత్తుపల్లిరూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధిహామీ కూలీలకు బడ్జెట్ తగ్గించారని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ వ్యక్తికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు వారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, లక్ష్మి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, స్వరూప, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో..


కల్లూరు: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

కల్లూరు/చింతకాని: ఆర్యవైశ్యులకు వైశ్య కార్పొరేషన్ ఇచ్చిన సందర్భంగా స్థానిక సీహెచ్ఎన్ఆర్ కల్యాణ మండపం వద్ద, చింతకానిలో ఆర్యవైశ్యులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పసుమర్తి చందర్‌రావు, ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు నగేష్, కల్యాణ మండపం అధ్యక్షుడు రాంబాబు, అచ్యుతరావు, ఆంజయ్య, రాంబాబు, హనుమంతరావు, పూర్ణయ్య, భాస్కర్‌రావు, కృష్ణార్జునరావు, శ్రీనివాసరావు, నగేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నాగుబండి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి అంబేడ్కర్ విగ్రహం వద్ద..

సత్తుపల్లి: మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన సందర్భంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, గాదె చెన్నారావు, ఐ.శ్రీనివాసరావు, పింగళి సామేలు, దండు ఆదినారాయణ, ఎండి కమల్‌పాషా, చల్లారి వెంకటేశ్వరరావు, తడికమళ్ల యోబు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష

కల్లూరు: గురుకులాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలంటూ గోకవరంలో నిరుద్యోగి తుమ్మల జయరాజు గురువారం నిరాహార దీక్ష చేపట్టాడు. 2023 ఆగస్టులో గురుకులాల్లో జేఎల్ హిస్టరీ పోస్టుకు పరీక్ష రాయగా 2024 ఫిబ్రవరిలో ఫలితాలు వచ్చాయని, 1:2 లో తాను ఇంటర్‌కు అర్హత సాధించినప్పటికీ తనకు ఉద్యోగం రాలేదని వాపోయాడు. ప్రభుత్వం అన్ని ఉద్యోగ పరీక్షా ఫలితాలు వెంటనే ప్రకటించడం వల్ల ఒక్కో అభ్యర్థికి 3 నుంచి 5 ఉద్యోగాలు వచ్చాయని, ఒక్క పోస్టులో కొందరు జాయిన్ అయితే మిగతా నాలుగు పోస్టులు బ్యాక్‌లాగ్ అయ్యాయన్నారు. డిసెండింగ్ పద్ధతిలో కౌన్సిలింగ్ చేపడితే ఎవరికీ అన్యాయం జరగదని ఆయన తెలిపాడు. నిరుద్యోగుల పక్షాన హైదరాబాద్‌లో నాలుగు రోజులుగా అమరణ నిరాహారదీక్ష చేస్తున్న అశోక్‌కు మద్దతుగా తాను తన గృహంలో నిరాహార దీక్ష చేస్తున్నట్లు తెలిపారు.

అధికారికి వినతి


జిల్లా కార్మిక శాఖాధికారి రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న రామకృష్ణ

సత్తుపల్లి: కార్మికుల సమస్యలపై జిల్లా కార్మిక శాఖాధికారి రమేష్‌బాబుకు ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ గురువారం సత్తుపల్లిలో వినతిపత్రం అందించారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు సిమెంట్ పనులు చేయటం వల్ల బయోమెట్రిక్‌లో వేలిముద్రలు పడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాతపద్ధతినే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సత్తుపల్లి కార్మికశాఖ అధికారి ఏసుపాదం, నాయకులు కె.శ్రీనివాసరావు, వీరబాబు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అన్నదానం

మధిరరూరల్: పట్టణంలో నిర్వహిస్తున్న మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల కేంద్రంలో గురువారం అన్నదానం నిర్వహించారు. బట్టు బాలస్వామి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారంతో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు స్వర్ణలత ప్రారంభించారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

కారేపల్లి: అమ్మ ఫౌండేషన్ చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ నాయకులు నందిని విక్రమార్కకు సంబంధించిన క్యాలెండర్లను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కారేపల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, సురేందర్ మనియార్, టోనీవీరప్రతాప్, తాజుద్దీన్, హీరాలాల్, వినోద్, రాంబాబు, తురక అనీల్, తాళ్ల సన్నీ, భీముడు, సుధాకర్, అర్జున్‌రావు, గుగులోతు నాగవేణి, పద్మ పాల్గొన్నారు.

శంకుస్థాపన

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఎస్‌డీఫ్ నిధులు రూ.4 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే నూతన చేతిపంపులకు గురువారం మిషన్‌భగీరథ డీఓ నవీన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఈ నరేందర్, దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి భారతి పాల్గొన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ముదిగొండ/కారేపల్లి: మండలంలోని పశువులకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఏప్రిల్ 14వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు ముదిగొండ మండల పశువైద్యాధికారి అశోక్‌కుమార్, కారేపల్లి ఇన్‌చార్జ్ వైద్యాధికారి ఉపేందర్, వెటర్నరీ అసిస్టెంట్ ఎల్.శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.


తల్లాడ: అన్నారుగూడెం జెడ్పీ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..

ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు


ఏన్కూరు: నృత్యం చేస్తున్న బాలికలు

పెనుబల్లి/తల్లాడ: మండలాల్లోని తాళ్లపెంట, తల్లాడ జెడ్పీ ఉన్నత పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు ఆయా పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ ఇచ్చారు. అలాగే గత విద్యా సంవత్సరంలో చదువుల్లోనూ, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు సురేష్, చండేశ్వరరావులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు దామోదరప్రసాద్, రాయల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ప్రకాష్, శ్రీనివాస్, విష్ణు, నవీన్‌ఖాన్, ప్రకాశం, కృష్ణయ్య, దుర్గారావు, ఎం.నరసింహారావు, రాజకుమారి, వెంకటేశ్వర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో వీడ్కోలు సమావేశం..

ఏన్కూరు/ముదిగొండ: క్రమశిక్షణ పాటిస్తే విజయం తథ్యం అని ఎస్సై బాదావత్ రవి, పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఏన్కూరులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అదే విధంగా ముదిగొండలోని పెద్దమండవలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విద్యార్థులకు అందించిన పరీక్ష సామగ్రిని ఉపాధ్యాయురాలు నక్షత్రమణి అందించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాండురంగారావు, సైదయ్య, ఉపాధ్యాయులు సుభాషిణి, చంద్రిక, సత్యావతి, నిర్మల, లతా, అన్నపూర్ణ, అనిత, సుజాత, విజయలక్ష్మి, శ్రీధర్, రాధ, శంకర్‌రావు, భీమ్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫేర్‌వెల్‌డే వేడుకలు

కల్లూరురూరల్: మండలంలోని పేరువంచ గ్రామ ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు గురువారం ఫేర్‌వెల్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోపుడు బండి సేవా సంస్థ డైరెక్టర్ సాధిక్‌అలీ విద్యార్థులకు చికెన్ భోజనంతో పాటు పది చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, వాటర్‌బాటిల్స్, జామెట్రీ బాక్స్‌లను అందించాడు. అనంతరం తోపుడుబండి మహిళా విభాగం ఇన్‌చార్జ్ ఆదిలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పబ్లిక్ పరీక్షల నిమిత్తం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇదే పాఠశాలలో గతంలో గ్రేడ్-1 హిందీ ఉపాధ్యాయురాలిగా పని చేసిన జానపాటి దేవకరుణ జ్ఞాపకార్థం ఆమె భర్త దేవసహాయం రూ.15వేలు పాఠశాలకు వితరణగా హెచ్ఎం సుదర్శన్‌రావుకు అందించారు. పూర్వ విద్యార్థి రామకృష్ణ, మిత్రబృందం కూడా విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు శిరీష ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన జానపద నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు మౌలాని, సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, సుజాత, రామానాయక్, మధుశ్రీ, సాగర్, ఆఫీస్ సబర్డినేట్ జాని పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


సత్తుపల్లిరూరల్: విద్యార్థులకు జామెంటరీ కిట్లు, పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం/ సత్తుపల్లిరూరల్/ బోనకల్/ కారేపల్లి: మండలంలోని వెంకటాపురం ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని కర్నాటి సుధాకర్‌రెడ్డి వితరణగా అందించారు. అదే విధంగా మీనవోలు జెడ్పీ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో సుఖబోగి రాములు ఫౌండేషన్ సభ్యుడు డాక్టర్ తరుణతేజ్, విష్ణు, అనీల్ పరీక్ష సామగ్రి అందించారు. సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాల, భద్రాద్రికొత్తగూడెం జిల్లా యర్రగుంట్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పది విద్యార్థులకు గురువారం నవచైతన్య సంస్థ ఆధ్వర్యాన జామెంటరీ కిట్లు, పరీక్షాప్యాడ్లను వితరణగా అందించారు. బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి పాఠశాలలో సన్‌రైజ్ అభ్యుదయ సేవాసమితి అధ్యక్షులు మాలతీదాస్ గురువారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. చింతకాని మండలంలోని పాతర్లపాడు, నేరడ, లచ్చగూడెం ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి సభ్యులు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాలల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. అదే విధంగా కారేపల్లి మండల పరిధిలోని గేట్‌కారేపల్లి ఆశ్రమ పాఠశాల, కోమట్లగూడెం, బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పదో తరగతి ఒక మైలురాయని.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి సామేలు, వెన్నపూస కృష్ణారెడ్డి, మేకల రమేష్, భూసిరెడ్డి, కృష్ణారెడ్డి, నిర్వాహకులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్, హెచ్ఎంలు నీరుడు నాగేశ్వరరావు, యాకోబు, పుల్లారావు, సుధీర్, రాగం శ్రీను, సత్యసాయి సేవా సమితి జిల్లా కన్వీనర్ ఆలస్యం నర్సింహారావు, జిల్లా సభ్యులు సాయి సుధాకర్, లక్ష్మీనారాయణ, చంద్రు ఫౌండేషన్ చైర్మన్ భూక్యా వీరన్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్ల జెడ్పీ హెచ్ఎస్‌లో గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో 9వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. దీంతో విద్యార్థులు ఆర్.లక్ష్మి సాత్విక, ఎం.నీలేష్‌నాయక్‌లకు చెరొక రూ.5వేలు చొప్పున మొత్తం రూ.10వేలు ప్రోత్సాహక బహుమతిగా తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాధిక్‌అలీ అందజేశారు. ఈ సందర్భంగా సాధిక్ అలీకి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

సత్తుపల్లిటౌన్: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ముగిశాయి. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలోని విద్యార్థులు పెట్టేబేడ సర్దుకొని ఇంటిబాట పట్టారు. రెండేళ్లపాటు కలిసి చదువుకొని వెళ్లిపోయే సమయంలో బావోద్వేగానికి లోనయ్యారు. హాస్టళ్ల వద్ద నుంచి ఆటోలు, ఇతర వాహనాలపై తల్లిదండ్రులతో కలిసి స్నేహితులకు బైబై చెప్పుకుంటూ వరి ఇళ్లకు వెళ్లారు.

మోటార్ చోరీ

కల్లూరు: మండలంలోని గోకవరం రెవెన్యూ పరిధిలో గల లింగయ్య కుంట చెరువు వద్ద బొబ్బిలి హనుమంతరావు వరిపొలంలో సాగునీటి కోసం అమర్చిన సీఆర్ఐ కంపెనీకి చెందిన 5 హెచ్‌పీ సామర్థ్యం గల మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 10వ తేదీ రాత్రి సమయంలో చోరీ చేశారు. బాధితుడు హనుమంతరావు గురువారం కల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మోటారు విలువు రూ.25 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

వితరణలు వెల్లువ

పాఠశాలకు బల్లలు..


పాఠశాలకు బల్లలు అందిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలకు గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.40 వేలు విలువ చేసే బల్లలను అందజేశారు. నీటి సంఘం మాజీ అధ్యక్షుడు దొడ్డా పుల్లయ్య తల్లి జ్ఞాపకార్థం రూ.20 వేలు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో ఈ బల్లలను వితరణ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేంద్రరావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు, మల్లు రామకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ బొల్లం శ్రీనివాసరావు, నూతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ.54వేలు ఆర్థిక సాయం

సత్తుపల్లిటౌన్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాధు శ్రీలేఖకు సత్తుపల్లి యువసేవా సమితి చేయూతనందించింది. యువసేవా సమితి ఆర్‌కె ఫౌండేషన్, యువసేవా సమితి కలిసి రూ.54,641 విరాళాలు సేకరించి బాధితురాలి కుటుంబ సభ్యులకు సీఐ టి.కిరణ్ చేతుల మీదుగా గురువారం అందించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ రాజు, ఈదుల ప్రిన్స్, షేక్ ఇమ్రాన్, మల్లెల రెడ్డి, మధు, శ్యామ్ పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థినులకు రూ.40 వేలు..

చింతకాని: మండలంలోని నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన రమ్యశ్రీ, పర్వీన్ అను ఇద్దరు విద్యార్థులకు బయ్యన తులిశమ్మ జ్ఞాపకార్థం వారి మనుమడు ఎన్నారై నల్లమోతు కిషోర్ అందజేసిన రూ.40 వేల నగదు పారితోషికాన్ని గురువారం ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షుడు బాబురావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కనపర్తి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.